

వాగు దాటుతున్న హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు

## మూడు గుట్టలు ఎక్కి.. వాగులు దాటి వైద్యం

### హెల్త్ అసిస్టెంట్‌ను అభినందించిన వైద్యాధికారులు, సిబ్బంది

వాజేడు, అక్టోబర్6: మండలంలోని కొంగాల గ్రామపంచాయతీలోని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దులో ఉన్న పెనుగోలు గిరిజన గ్రామానికి వైద్యసేవలు అందించేందుకు హెల్త్ అసిస్టెంట్ గురువారం మూడు గుట్టలు ఎక్కి, మూడు వాగులు దాటి వైద్యం అందించాడు. 16 కిలోమీటర్లు కాలినడకన వెళ్లిన చిన్న వెంకటేశ్వర్లు ఉదయం 11 గంటలకు బయలుదేరి సాయంత్రానికి గ్రామానికి చేరుకున్నాడు. గ్రామంలో ఉన్న 11 ఇండ్లలో దోమల మందు స్ప్రేయింగ్ చేయించి, 43 మందికి రక్తపూతలు సేకరించి మందులను అందజేశాడు. అనంతరం రాత్రి అక్కడ బస చేసి శుక్రవారం ఉదయం 11 గంటలకు తిరిగి వచ్చాడు. విధుల పట్ల అంకితభావం ప్రదర్శించిన హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లును వైద్యాధికారులు, తోటి సిబ్బంది అభినందించారు.

### సెల్‌ఫోన్ అప్పగింత

చిట్యాల, అక్టోబర్6: చల్లగరిగ గ్రామానికి చెందిన మెరుగు సంపత్‌కుమార్ తన సెల్‌ఫోన్ పోగొట్టుకోవడంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి పట్టుకుని శుక్రవారం అందజేసి నట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కోమల, హెడ్‌కానిస్టేబుల్ సురేందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RENT



★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212. NTW-321567

PLOT FOR SALE



★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 గుంట భూమి 2 లక్షలు మాత్రమే (121 గజాలు). యాదాద్రి దగ్గర... ఆలేరు వద్ద. అతి తక్కువ ప్లాట్లు కలవు. Cont: 8008091512. స్పాట్ రిజిస్ట్రేషన్. NT-317956

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999. NT-318030

WANTED




★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-310380

★RRR కు దగ్గరలో DTCP Approved Layout @ 4999/-. Company లో పనిచేయుటకు Marketing Directors Part Time/ Full Time, Salaried Free-lancers కావలెను. Cont: 8712379382, 9391665516. NT-318390

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలి

- రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి
- అదనపు కలెక్టర్ కే వెంకటేశ్వర్లు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 6: సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే మాత్రమే రైతులు పత్తిని విక్రయించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రగతిభవన్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన పత్తి కొనుగోలు జిల్లాస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2023-24



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

సంవత్సరానికి పత్తి క్వింటాల్‌కు రూ. 7020 కనీస మద్దతు ధరను ప్రకటించిందని అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే మాత్రమే పత్తిని అమ్ముకోవాలని సూచించారు. పత్తిని విక్రయించేందుకు రైతులు తమ వెంట ఆధార్‌కార్డుతో అనుసంధానించిన బ్యాంకు పాస్ పుస్తకాన్ని తీసుకువస్తే వారి ఖాతాల్లోనే నేరుగా డబ్బులు జమ చేస్తారని అన్నారు. పత్తిని బాగా శుభ్రం చేసి, తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. సీసీఐ అధికారులు ఉదయం 10 గంటల వరకు పత్తి కొనుగోలును ప్రారంభించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో భూపాలపల్లి మార్కెట్ చైర్మన్ లక్ష్మీనరసింహారావు, కాటారం మార్కెట్ చైర్మన్ పెండ్యాల మమత, జిల్లా వ్యవసాయ, తూనికల, కొలతల, పోలీసు శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్‌ల యజమానులు పాల్గొన్నారు.

### డీఎంహెచ్‌వోగా మధుసూదన్

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్6(నమస్తే తెలంగాణ) : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ మధుసూదన్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన గతంలో చిట్యాల ఆస్పత్రిలో పనిచేశారు. జిల్లాలో డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పనిచేసి వరంగల్‌కు బదిలీపై వెళ్లారు. వరంగల్‌లో ప్రోగ్రాం ఆఫీసర్‌గా పనిచేస్తున్న మధుసూదన్ పదోన్నతిపై భూపాలపల్లి డీఎంహెచ్‌వోగా బదిలీ అయ్యారు. ఇక్కడ ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీరాంకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.

### 10 లీటర్ల గుడుంబా పట్టివేత

టేకుమట్ల, అక్టోబర్6: మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో 10 లీటర్ల గుడుంబా పట్టుకున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన బుదారపు రాజేశ్వరి, బూత్కూరి సమ్మక్క గుడుంబా అమ్ముతున్నారన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా 10 లీటర్ల గుడుంబా దొరికింది. వారిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసి, మళ్లీ అమ్మితే రూ. లక్ష జరిమానా వేస్తామని కౌన్సెలింగ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

### గుడుంబా స్థావరాలపై దాడులు

ములుగురూరల్, అక్టోబర్6: మండలంలోని మాన్సింగ్ తండాలోని గుడుంబా తయారీ కేంద్రాలపై శుక్రవారం పోలీసులు దాడులు చేశారురు. ముగ్గురు వ్యక్తుల నుంచి 12లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని 500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ములుగు ఎస్సై-2 రామకృష్ణ తెలిపారు.

### కానిస్టేబుల్ ఉద్యోగాలకు ముగ్గురు ఎంపిక

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 6: జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అందించిన కానిస్టేబుల్ శిక్షణ ద్వారా ముగ్గురు అభ్యర్థులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.వెంకట్రాజం, గడ్డం శివకృష్ణ, పీసర నితిన్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారిని ఆమె అభినందించారు.

## గంజాయి కొనుగోలు చేసిన యువకుల అరెస్ట్

కాటారం, అక్టోబర్6: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి సేవిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై అభినవ్, ఎస్సై-2 సురేశ్, కానిస్టేబుళ్లు లక్ష్మీరాజు, వేణు, జంపన్నతో వెళ్లి చూడగా వంశీ అనే యువకుడు గంజాయి సేవిస్తూ కనిపించాడు. పక్కనే ఉన్న నిఖిల్‌రాజును తనిఖీ చేయగా 180 గ్రాముల గంజాయి ఉన్న ఓ ప్యాకెట్ పట్టుబడింది. పోలీసులు వారిని తహసీల్దార్ నాగరాజు సమక్షంలో ప్రశ్నించగా నిఖిల్‌రాజు ఇంటర్ పూర్తి చేసి ఇంటి వద్ద ఖాళీగా ఉంటూ గంజాయికి అలవాటుపడినట్లు వెల్లడించారు. వంశీకి అమ్మగా అతడు సేవిస్తున్నట్లు తెలిపాడు. గంజాయితో పాటు రెండు స్మార్ట్



నిందితులతో ఎస్సై అభినవ్

ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి సదరు యువకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.

### బీఆర్ఎస్‌లో చేరిన ఎంపీటీసీ

ములుగురూరూరల్, అక్టోబర్6: తాడ్వాయి మండలం నర్సాపురం గ్రామ ఎంపీటీసీ నాలి సుమలతారమేశ్ జడ్పీచైర్‌పర్సన్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, రాష్ట్ర రెడ్‌కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డిల సమక్షంలో శుక్రవారం ములుగులో బీఆర్ఎస్ పార్టీలో చేరా రు. ఈ మేరకు నాగజ్యోతి సుమలతకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ పార్టీలోకి ఇతర పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు గులాబీ దళంలోకి వస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయమని, ప్రజలు మెచ్చిన పాలన స్వరా ష్ట్రంలో కొనసాగుతుందని వివరించారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వేములపల్లి భిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



నాగజ్యోతి, సతీశ్‌రెడ్డిలతో ఎంపీటీసీ నాలి సుమలత, తదితరులు



దివ్యాంగులకు వాహనాలను అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర, వాసుదేవారెడ్డి

## దివ్యాంగులకు అండగా సీఎం కేసీఆర్

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 6: దివ్యాంగులకు అండగా సీఎం కేసీఆర్ ఉన్నారని, ఆయన వెంటే మీరుండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. శుక్రవారం సింగరేణి ఇల్లందు క్లబ్ హౌస్‌లో జిల్లాలోని 37 మంది దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా గండ్ర, రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ కేతిరి వాసుదేవా రెడ్డి, కలెక్టర్ భవేశ్ మిశ్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 6 వేల మంది దివ్యాంగులు ఉన్నారని, వారందరికీ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ దివ్యాంగులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి, దళితబంధు, రెండు పడకల ఇండ్ల కేటాయింపులో దివ్యాంగులకు ప్రత్యేక కోటను కల్పించి అందజేశామన్నారు. పనిచేస్తున్న ప్రభుత్వానికి మీరంతా అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

### నిరుద్యోగ యువతకు నైపుణ్యాలను అందించాలి

#### ఐటీడీఏ పీఓ అంకిత్

ములుగురూరల్, అక్టోబర్6: నిరుద్యోగ యువతకు నాణ్యమైన నైపుణ్యాలను అందించాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. శుక్రవారం ఆయన ములుగు మండలంలోని జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించారు. షెడ్యూల్డ్ నిరుద్యోగ అభ్యర్థులకు రెసిడెన్షియల్ మోడ్‌లో నెట్‌వర్క్ అసోషియేషన్ కోర్సును అందిస్తున్న తీరును పరిశీలించారు. అభ్యర్థుల హాజరును పరిశీలించి గైర్హాజరైన వారి విషయమై సెంటర్ ఇన్‌చార్జి ఉమను అడిగి తెలుసుకున్నారు. ఫ్యాకల్టీ, మొబిలైజర్లతో సంభాషించి వివిధ కంపెనీల్లో ప్లేస్‌మెంట్ కోసం ప్రణాళిక వేయడం, సిస్టమ్‌లపై క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు ప్రతి సబ్జెక్టుపై తగిన నాణ్యమైన థీమ్‌లను అందించాలన్నారు. అనంతరం కంప్యూటర్స్‌పై అభ్యర్థులు నేర్చుకున్న టైపింగ్‌ను ఆయన పరిశీలించారు. అక్కడి నుండి వంట గదిని తనిఖీ చేసి అభ్యర్థులకు సరిపడా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు.



కంప్యూటర్ నైపుణ్యాన్ని పరిశీలిస్తున్న పీఓ అంకిత్